"ఏమో, ఇంకా ఏదీ మాట్లాడ లేదతడు."

"అవునో కాదో ఇక్కడే తేల్చేయ మనరాదూ? మళ్ళీ మళ్ళీ తిరగడానికి మగవాళ్ళెవరూ లేరని చెప్పు."

ఆ మాటలన్నీ శశాంకకు వినబడు తూనే ఉన్నాయి.

అలివేలమ్మ నెమ్మదిగా ఇవతలికి రానే వచ్చింది. "ఏం బాబూ? పిల్లను చూచావు. నీకు నచ్చితే నీ తమ్ముడికి నచ్చినట్టే అన్నావు. మరి ఏదో..."

కళ్ళనిండుగా కౌతుకం నింపుకొని గుమ్మంలో నిలబడిన నిర్మలను చూచి చిరునవ్వు నవ్వాడు శశాంక.

"పిన్నీ, ఆయన నవ్వాడంటే ఈ సంబంధం కుదురదనే గుర్తు."

ఊపిరి బిగబట్టుకొన్నట్టుగా శశాంక ముఖంలోకి చూస్తోంది అలివేలమ్మ.

"వినత మా ఇంటి కోడలవుతుంది, అత్తగారూ! తమ్ముడు మళ్ళీ చూడ వలసిన పనిలేదు." శశాంక గబుక్కున లేచి బాగ్‌లోంచి తల్లి ఇచ్చిన వస్తువులు ఇవతలికి తీశాడు. "వినతా!" మృదు స్వరాన పిలిచాడు.

వినత వచ్చింది.

అవి ఆమె చేతిలో పెడుతూ ఒక్క క్షణం అతిసమీపంగా ఆమె కళ్ళలోకి చూచాడు. అప్రయత్నంగా వినతకూడా కళ్ళెత్తి అతడి ముఖంలోకి చూడబోయి ఎదురుగా కళ్ళు వాల్చుకొంది. 'అతడి చూపులు తనలో అంత దీక్షగా, విహ్వలంగా ఏమిటి వెదుకుతున్నాయి?' గుండె దడపుట్టింది.

శశాంక చూపులు త్రిప్పుకొంటూ. "ఇదే నిశ్చితార్థం. మాకు అడగవలసిన మాటలు, అభ్యంతరాలు ఏమీ లేవు. ముహూర్తం పెడితే అందుకు తయారవడం మా పని."

"పెద్దమనిషి అమ్మ..." ఒక్కసారిగా కలిగిన ఆనందం ఆమె గొంతు కడ్డంపడింది.

"పెద్దరికమంతా నామీదే పెట్టి పంపిందండీ."

బయల్దేరే వేళకు ఇంతకుముందే ఇంటికి వెళ్ళిపోయిన నిర్మల కారులో తిరిగి ప్రత్యక్షమైంది. "హైదరాబాద్ మీదుగానే వెళుతున్నాం. మిమ్మల్ని అక్కడ దించేసి వెడతాం. ఎక్కండి."

నిర్మలభర్త శశాంకకు పరిచయం కావడం, విశ్వనాథ్ అతడూ కారులోకి ఎక్కడం, కారు రివ్వున దూసుకు పోవడం అయిదు నిమిషాల్లో జరిగి పోయింది.

దారి పొడుగునా నిర్మల భర్తమీద మీదపడి మాట్లాడుతూ, గలగలనవ్వుతూ తమ అనురాగ దాంపత్యం ఎత్తి చూపి నట్టుగా ప్రవర్తిస్తుంటే తమను కారులో తీసుకువచ్చిన స్వార్థం అర్థమైనట్టయింది శశాంకకు. 'ఎంత చిత్రం స్త్రీ ప్రకృతి?' నవ్వుకొన్నాడు.

(సశేషం)





# గోపీచంద్ పతితులు

వెనక్కు తిరిగి చూచుకుంటే నాకు ఒకటి అనిపిస్తూవుంది. దురదృష్ట జాతకులకు ఎవ్వరూ సహాయం చెయ్యలేరు. ఎవరన్నా సహాయం చెయ్యదలిస్తే ఆ దురదృష్టం వారికి కూడా అంటుకోవటం మాత్రమే జరుగుతుంది. జీవితంలో ఏదో ఒక కారణంతో సంఘం హీనంగా చూడటం మొదలుపెడితే ఆ దృష్టిని ఏమి చేసికూడా వదిలించుకోలేం. ఒకప్పుడు పడ్డ మరక చచ్చేవరకు మరకగానే ఉంటుంది. అందుకనే ఆ మరకను తుడిచి వేసుకోటానికి ప్రయత్నించటం తప్పేమో—అనిపిస్తూవుంటుంది కూడాను.

నేను వివాహం అంటే ఏమిటో ఎరగని కులంలో పుట్టాను. పెద్దలు ఆ కులాన్ని అలా వుంచారు. ఆ కులంలో

భగవంతుడు నన్ను పుట్టించాడు. ఇటువంటి కులం ఒకటి లేకపోతే సంఘంలో కట్టుబాట్లు అనేవి లేకుండాపోయి, అవినీతి ప్రబలిపోతుందనే ఉద్దేశంతో నాకులం సృష్టింపబడిందని ఇటీవల మతి మంతులా కొందరు చెప్పటం నేను విన్నాను. ఏమి న్యాయం! మిగిలిన సంఘాన్ని రక్షించటానికి—అవినీతిని ఒక చోట కుప్పగా పోగుజేస్తారా? అ కుప్ప నుంచి వచ్చే దుర్గంధం మిగిలిన సంఘానికి కొట్టదూ? ఏదో ఒక నెపంతో మమ్మల్ని వున్నచోటే వుంచటానికి చేసే ప్రయత్నం ఇది. మేము వున్న స్థితిలో వాళ్ళ కుటుంబాలు వుంటే తెలిసొచ్చేది. ఇప్పుడు ఎట్లా తెలుస్తుంది? వాళ్ళు సుఖంగా వుండటానికి మేము శరీరాలను, జీవితాలను అమ్ముకొని సహాయపడు తుంటిమి! మేమేమైతే వాళ్ళకేం?

మా ఇంటికి వూళ్ళోవున్న పెద్ద మనుషులు చాలామంది వచ్చిపోతూ వుండేవారు. మా అమ్మకోసం వచ్చే వాళ్ళలో శ్రీరంగం అనే ఆయన ముఖ్యం. మా అక్క పెద్దది అయిం తర్వాత మా అక్కకోసం కొంతమంది పెద్దమనుష్యులు వచ్చిపోతూండేవారు. మా అక్క అమ్మలాంటిది కాదు. మొగ వాళ్ళమీద, మమ్మల్ని ఈ స్థితిలో వుంచిన సంఘంమీద కసిగా వున్నట్లు ప్రవర్తించేది. మా అమ్మ మా ఇంటికి వచ్చినవాళ్ళని గురించి ఇతరులకు తెలియ నిచ్చేది కాదు. ఎవ్వరయినా అడిగినా, "ఆయన అలాంటి ఆయన కాదమ్మా! నేను ఆయన్ని చిన్నప్పటినుంచీ ఎరుగుదును. అందుకని అప్పుడప్పుడు వచ్చి పలకరించి పోతూవుంటారు" అనేది. ఆయనెక్కడ? మనం ఎక్కడ? ఆయన మనలాంటివాళ్ళ ఇళ్ళలో అడుగుపెడితేనే పావనం అవుతై" అనేది. నిజం చెపితె తనది ఏమో పోతుందనికాదు. ఏముంది మాకు పోవటానికి? సంఘం మాకు ఏమి మిగిల్చింది కాపాడుకోటానికి? నిజం తెలియనిస్తే ఆ పెద్దమనిషిని సంఘం తేలిగ్గా చూస్తుందనీ, ఆయనకు ఇబ్బంది కలిగించటం ఎందుకనీ అలా చెప్పేది. మా అక్క అలా చెప్పేది కాదు. తన దగ్గరకు ఎవ్వరన్నా వస్తే పనికట్టుకొని అందరికీ చెప్పేది.


"నిన్ను విడిచిపెట్టి వుండలేను" అన్నాడు. "దానికి నేనేం చేసేది?" అనేది.

"నీవు నన్ను ప్రేమిస్తున్నావా?" అని అడిగాడు. "ఇతగాడితోనే వుండమని ఆ దేవుడు నా మొహాన రాసి పెట్టాడు కాబోలు" అనేది.

"నీ శరీరం కాదు, నీ హృదయం నాక్కావాలి" అన్నాడు. "వీళ్ళకీ వాళ్ళకీ హృదయం యిచ్చుకుంటూ కూర్చోవడం కంటే నా కింకేమీ పనిలే?" అనేది.

ఏదో ఒక ఉపాయంతో వచ్చి వెళ్ళి నాయన కుటుంబానికి ఈ విషయం తెలి






సేటట్లు చేసేది. మా అమ్మకు ఈ పనులు ఇష్టంగా వుండేవికావు. కోప్పడేది.

"నేనేమీ అబద్ధం చెప్పలేదుగా!" అనేది అక్క.

"పదిమందికీ తెలియటం వాళ్ళకు ఇష్టం ఉండదే" అనేది అమ్మ.

"ఇతరులకు తెలియటం ఇష్టంలేని కుక్కలకొడుకులు నా ఇంటికి ఎందుకు రావాలి?" అనేది అక్క. ఒకసారి వొక విచిత్రమైన సంఘటన జరిగింది. ఇన్నేళ్ళు జరిగినా, ఆ సంఘటన కళ్ళకు కట్టినట్లు జ్ఞాపకం వుంది.

పెద్దాయన ఒకాయన మా అక్క కోసం వస్తూండేవాడు. ఆయన, అక్కంటే మహా యిష్టంగా వుండేవాడు. ఒక్క రోజుకూడా అక్కను విడిచిపెట్టి వుండేవాడు కాడు. అక్క ఎట్లాచేసిందో, ఈ విషయం ఆయన యింటోవాళ్ళకు తెలిసేటట్లు చేసింది. చీకటి పడింతర్వాత ఆయన భార్య ఎవ్వరికీ కనుపించకుండా మా యింటికి వచ్చింది. తన భర్త మా యింటికి వస్తున్నాడా—అని అడిగింది.

"వస్తున్నారు" అని చెప్పింది అక్క.

రాకుండా చెయ్యవలసిందని ఆమె మా అక్కను కోరింది.

"మీరే చేసుకోరాదూ?" అని అడిగింది అక్క.

తాము సంసారులమనీ, పురుషులను ఆకర్షించే నేర్పు తాము వృత్తిగా పెట్టుకున్న వాళ్ళతో కామనీ, అందుకని అలా వృత్తిగా పెట్టుకున్న వాళ్ళతో పోటీపడి తాము భర్తలను కాపాడుకోలేమని

భగవంతుడు నన్ను పుట్టించాడు. ఇటువంటి కులం ఒకటి లేకపోతే సంఘంలో కట్టుబాట్లు అనేవి లేకుండాపోయి, అవినీతి ప్రబలిపోతుందనే ఉద్దేశంతో నాకులం సృష్టించబడిందని ఇటీవల మతి మంతులు కొందరు చెప్పటం నేను విన్నాను. ఏమి న్యాయం! మిగిలిన సంఘాన్ని రక్షించటానికి—అవినీతిని ఒక చోట కుప్పగా పోగుచేస్తారా? అ కుప్ప నుంచి వచ్చే దుర్గంధం మిగిలిన సంఘానికి కొట్టదూ? ఏదో ఒక నెపంతో మమ్మల్ని వున్నచోటే వుంచటానికి చేసే ప్రయత్నం ఇది. మేము వున్న స్థితిలో వాళ్ళ కుటుంబాలు వుంటే తెలిసొచ్చేది. ఇప్పుడు ఎట్లా తెలుస్తుంది? వాళ్ళు సుఖంగా వుండటానికి మేము శరీరాలను, జీవితాలను అమ్ముకొని సహాయపడుతుంటిమి! మే మేమైతే వాళ్ళకేం?

మా ఇంటికి వూళ్ళోవున్న పెద్ద మనుషులు చాలామంది వచ్చిపోతూ వుండేవారు. మా అమ్మకోసం వచ్చే వాళ్ళలో శ్రీరంగం అనే ఆయన ముఖ్యం. మా అక్క పెద్దది అయిం తర్వాత మా అక్కకోసం కొంతమంది పెద్దమనుష్యులు వచ్చిపోతూండేవారు. మా అక్క అమ్మలాంటిది కాదు. మొగ వాళ్ళమీద, మమ్మల్ని ఈ స్థితిలో వుంచిన సంఘంమీద కసిగా వున్నట్లు ప్రవర్తించేది. మా అమ్మ మా ఇంటికి వచ్చినవాళ్ళని గురించి ఇతరులకు తెలియనిచ్చేది కాదు. ఎవ్వరయినా అడిగినా, "ఆయన అలాంటి ఆయన కాదమ్మా! నేను ఆయన్ని చిన్నప్పటినుంచీ ఎరుగుదును. అందుకని అప్పుడప్పుడు వచ్చి పలకరించి పోతూవుంటారు" అనేది. ఆయనెక్కడ? మనం ఎక్కడ? ఆయన మనలాంటివాళ్ళ ఇళ్ళలో అడుగుపెడితేనే పావనం అవుతై" అనేది. నిజం చెపితె తనది ఏమో పోతుందనికాదు. ఏముంది మాకు పోవటానికి? సంఘం మాకు ఏమి మిగిల్చింది కాపాడుకోటానికి? నిజం తెలియనిస్తే ఆ పెద్దమనిషిని సంఘం తేలిగ్గా చూస్తుందనీ, ఆయనకు ఇబ్బంది కలిగించటం ఎందుకనీ అలా చెప్పేది. మా అక్క అలా చెప్పేది కాదు. తన దగ్గరకు ఎవ్వరన్నా వస్తే పనికట్టుకొని అందరికీ చెప్పేది.

"నిన్ను విడిచిపెట్టి వుండలేను" అన్నాడు. "దానికి నేనేం చేసేది?" అనేది.


"నీవు నన్ను ప్రేమిస్తున్నావా?" అని అడిగాడు. "ఇతగాడితోనే వుండమని ఆ దేవుడు నా మొహాన రాసి పెట్టాడు కాబోలు" అనేది.

"నీ శరీరం కాదు, నీ హృదయం నాక్కావాలి" అన్నాడు. "వీళ్ళకీ వాళ్ళకీ హృదయం యిచ్చుకుంటూ కూర్చోవడంకంటే నా కింకేమి పనిలే?" అనేది.

ఏదో ఒక ఉపాయంతో వచ్చి వెళ్ళి నాయన కుటుంబానికి ఈ విషయం తెలి








సేటట్టు చేసేది. మా అమ్మకు ఈ పనులు ఇష్టంగా వుండేవికావు. కోప్పడేది.

"నేనేమీ అబద్ధం చెప్పలేదుగా!" అనేది అక్క.

"పదిమందికీ తెలియటం వాళ్ళకు ఇష్టం ఉండదే" అనేది అమ్మ.

"ఇతరులకు తెలియటం ఇష్టంలేని కుక్కలకొడుకులు నా ఇంటికి ఎందుకు రావాలి?" అనేది అక్క. ఒకసారి వొక విచిత్రమైన సంఘటన జరిగింది. ఇన్నేళ్ళు జరిగినా, ఆ సంఘటన కళ్ళకు కట్టినట్లు జ్ఞాపకం వుంది.

పెద్దాయన ఒకాయన మా అక్క కోసం వస్తూండేవాడు. ఆయన, అక్కంటే మహా యిష్టంగా వుండేవాడు. ఒక్కరోజుకూడా అక్కను విడిచిపెట్టి వుండేవాడు కాదు. అక్క ఎట్లాచేసిందో, ఈ విషయం ఆయన యింటోవాళ్ళకు తెలిసేటట్లు చేసింది. చీకటి పడింతర్వాత ఆయన భార్య ఎవ్వరికీ కనుపించకుండా మా యింటికి వచ్చింది. తన భర్త మా యింటికి వస్తున్నాడా—అని అడిగింది.

"వస్తున్నారు" అని చెప్పింది అక్క.

రాకుండా చెయ్యవలసిందని ఆమె మా అక్కను కోరింది.

"మీరే చేసుకోరాదూ?" అని అడిగింది అక్క.

తాము సంసారులమనీ, పురుషులను ఆకర్షించే నేర్పు తాము వృత్తిగా పెట్టుకున్న వాళ్ళతో కామనీ, అందుకని అలా వృత్తిగా పెట్టుకున్న వాళ్ళతో పోటీపడి తాము భర్తలను కాపాడుకోలేమని

అన్నది. కాబట్టి తన భర్తను విడిచి పెట్టమని కోరింది.

ఈ మాటలకు అక్కకు కోపం వచ్చి "పోనీ మీరు నా దగ్గర ఎందుకు నేర్చుకో గూడదు ?" అన్నది.

"వారితోపాటు మీరు కూడా రండి. నేర్పుతాను" అన్నది.

అక్క మాటలకు ఆమె ఉలిక్కి పడింది. కంగారుపడింది. సంబాళించు కొని "నా కెందుకివన్నీ—నేను సంసా రిని" అన్నది.

"చేశావులెద్దు సంసారం! నువ్వు గాంగా" అన్నది. అక్క... అక్క సంగతి నాకు తెలుసు. అక్క ఏదైనా ఓర్చుకోగలదు గాని "నేను సంసారిని" అని ఏ స్త్రీ గొప్పగా చెప్పుకున్నా ఓర్చు కోగలిగేది కాదు

అంతటితో వూరుకోక, "పోనీ మీరే వదిలిపెట్టగూడదా" అని అడిగింది అక్క,

"నేను తాళి కట్టినదాన్ని..." అని ఉక్రోషంగా మొదలుపెట్టింది ఆమె.

"కట్టావు లెద్దురూ తాళి, మీరేగా ఎట్లాగయితేం ?" అన్నది అక్క. "అటువంటి తాళులు రోజుకి డెబ్బయి కడతాను నేను" అని పూర్తిచేసింది అక్క.

అక్క మాటలకు ఆమె లోలోపల ఉడికిపోయింది అమ్మ చాలా సర్దటా నికి ప్రయత్నించింది.

"చిన్నతనంలే అమ్మా! దాని మాటలు పట్టించుకోకండి" అని ఆమెను ప్రార్థించింది. "నేనేదో సర్దుబాటు చేస్తానులెండి" అన్నది. కాని అక్క వూరుకుంటేగా!

"ఆయనకు నేనంటే అమితమైన ప్రేమ" అని మళ్ళీ రెట్టించింది.

"దీన్నేనా ప్రేమ అనేది ?" అని అడిగింది ఆమె.

అక్క ఆమె ఉద్దేశం గ్రహించింది. దీనిని "కామం" అంటారని ఆమె ఉద్దేశం. "దీన్ని ప్రేమ అని ఎందు కంటారు? ఏ అర్ధరాత్రివేళో వచ్చి లైట్లు ఆర్పి నిద్రపోతున్న భార్య పక్కన జేరి, ఆమె నిద్రలేచేటప్పటికి పని పూర్తి చేసుకోవటం ప్రేమ! మంచి మంచం అక్కరలేదు! మంచి గాలి అక్కరలేదు! చివరికి మంచి మాట కూడా అక్కర్లేదు" అన్నది అక్క.

ఇక ఆమె అక్కడ వుండలేక పోయింది. వెళ్ళిపోయింది. ఆమె వెళ్లి పోయిన తర్వాత అమ్మ అక్కను నానా చివాట్లు పెట్టింది.

"నువ్వెందుకూ పనికిరాకుండా పోతావ్!" అని అన్నది.

"ఇప్పుడు పనికివస్తున్న దానికంటె పనికిరాకుండా పోవటమే మెరుగు" అన్నది అక్క.

అక్క మనస్సు చాలా మంచిది. ఆ సంగతి నాకు తెలుసు. కాని జీవితంమీద విపరీతమైన అసంతృప్తి వుండేది. ఆ







అసంతృప్తికి అప్పుడు నాకు కారణం తెలిసేది కాదు.

మా అమ్మకు నేను చదువుకోవాలని ఉండేది. ఇంటి విషయం ఏదడిగినా, "నీ కెందుకే ఈగొడవంతా? శుభ్రంగా చదువు కొని ఏదన్నా వుద్యోగం చేసుకో" అనేది.

నాకూ చదువుకోవాలనే వుండేది. బాగా చదివే దాన్ని. స్కూలు ఫైనలు పాసయ్యాను. ఆ రోజుల్లో నాకొక కుర్ర

వానితో పరిచయం అయింది. అతని పేరు మురళీ మోహనరావు.

మురళీ మోహనరావుది పెళ్ళి చేసుకునే కులం. నన్ను వివాహం చేసుకోమని అడిగా. అప్పటికే ఆయన ఉద్యోగం చేసుకుంటున్నారు. మా వివాహానికి తల్లిదండ్రులను ఒప్పిస్తానని, వారు ఒప్పుకోకపోతే వివాహం చేసుకుని వేరుగా ఉందామని చెప్పారు.

ఈ విషయం అమ్మతో చెప్పాను.

"పెళ్లేమిటే నీ మొహం" అన్నది అక్క. "ఉబలాటం తీరేదాకా పెళ్ళి అంటారు. తరువాత ఏదోవొక అభాండం నెత్తినవేసి తన్ని తగిలేస్తారు. అప్పటికి యే ఇద్దరు ముగ్గురు పిల్లలో పుట్టివున్నారంటే ఎత్తుకు తినాలిసిందే వాళ్ళు" అన్నది.

అక్క ఎప్పుడూ అట్లాగే మాట్లాడుతుంది. అందుకని ఆమె మాటలు పట్టించుకోలేదు. అమ్మను ఒప్పించటం ఏమంత కష్టంకాదు. ఎందుకంటే, ఆమె ఎప్పుడూ నేను వివాహం చేసుకోవటమే మంచిది— అనే అభిప్రాయంతో వుండేది. "కాకపోతే చదువు పూర్తిచేసుకొని ఉద్యోగంలో చేరి, తరువాత వివాహం చేసుకుంటే బాగుంటుందేమో—" అని అన్నది.

* * *

మా వివాహం అయింది. మురళీ మోహనరావుగారి తల్లిదండ్రులుగానీ, బంధువర్గంగానీ మా వివాహానికి రాలేదు. వివాహం అయింతర్వాత మేము వేరే కాపురం పెట్టాం. మురళీ మోహనరావుగారు నేనంటే చాలా ఇష్టంగావుండేవారు. కాని అంత యిష్టంలోనూ చెడ్డ పరిస్థితులనుంచి నన్ను ఉద్ధరించాననే భావం లీలగా వారికి వుంటూనేవుండేది. అప్పుడు నన్నిభావం ఎక్కువగా బాధపెట్టేదికాదు. వారు ఉద్ధరించినమాట నిజమేగా. నాకోసం తల్లిదండ్రులనూ సంఘంలో ఉన్న గౌరవాన్ని త్యజించినమాట నిజమేనా అని అనిపించేది అందుకని "మీ బంధువులను మన యింటికి తీసుకురాకు. అవసరం అనుకుంటే నీవే అప్పుడప్పుడు వెళ్ళి వస్తూవుండు" అని వారు చెప్పినప్పుడు కూడా నేను అట్టే మనస్సుని కష్టపెట్టుకోలేదు. వారు చేసిన స్వార్థత్యాగానికి నావల్ల వారి కేవిధమైన అగౌరవం కలగకుండాచూడటం నాధర్మమని నిశ్చయించుకున్నాను. ఆ విధంగా ప్రవర్తించాను.

"నువ్వీ వృత్తి మానివెయ్యాలి అక్కా" అన్నాను.

"ఎందుకే?"

"ఈ వృత్తిలో వున్నంతకాలం మనకు సంఘంలో గౌరవం వుండదు."

"సరే, నువ్వు వివాహం చేసుకున్నావు గదా? నీ కేమాత్రం వచ్చిందే సంఘంలో గౌరవం?"

ఈ ప్రశ్న నన్ను కలవరపరచింది.



మాకు వివాహం అయింతర్వాత అనేక టీపార్టీలు జరిగినై. అన్నిటిలోనూ పెద్దలు మురళీమోహనరావుగారు చేసిన స్వార్థత్యాగాన్ని మెచ్చుకున్నారు. నా సంగతి ఎత్తినవారు లేరు. ఎవ్వరయినా ఎత్తినా "ఇటువంటి కులంలోనుంచి తనభార్యను ఎన్నుకోవడం ఆయన విశాలహృదయానికి, విప్లవ దృష్టికి నిదర్శనం" అని మాత్రమే అన్నారు. పైగా కొంతమంది "మురళీమోహన్ మీద ఉంచిన నమ్మకం సమంజసమైనదని ఋజువు చేసుకోవలసిన భారం మీమీద వుంది" అని కూడా అన్నారు.

అంటే ఎవ్వరూ నా కులం సంగతి మరచిపోలేదు అన్నమాట. నా శీలం మీద దృఢమైన నమ్మకం ఎవ్వరికీ లేదన్నమాట. ఇవన్నీ జ్ఞాపకం వచ్చి అక్కకు వెంటనే సమాధానం చెప్పలేకపోయాను.

"నేను ఇంకొక సంగతి అడుగుతాను చెప్పవే" అన్నది అక్క. "మన ఇంటికి అనేకమంది పెద్దపెద్దవాళ్ళం, గొప్పగొప్పవాళ్ళం — అనుకునేవాళ్ళు వస్తున్నారు. వాళ్ళు చెయ్యని చెడుపని మనమేమీ చెయ్యటంలేదు గదా! వాళ్ళకు పోలేదేమే సంఘంలోగౌరవం? వాళ్ళతో సహవాసం చేసేటప్పుడుగానీ, సంబంధాలు చేసేటప్పుడుగానీ ఎవ్వరూ ఈ సంగతులు ఆలోచించరేం? వాళ్ళిక్కడకు వస్తూ వుండిరి; సంఘంలో గౌరవం, పొందుతూనే వుండిరి; వీలైనప్పుడల్లా మనల్ని గురించి ఒక చెడుమాట విసురుతూనే వుండిరి."

నిజమే! అక్క చెప్పింది నిజమే. కాని ఒకరికోసం మనం నీతిగా వుండం. మనకోసం మనమే ఉండాలని నా అభిప్రాయం.

"ఇతరుల సంగతి అలా వుంచు అక్కా. మన సంగతైనా మనం ఆలోచించుకోవాలి గదా" అన్నాను. "మనల్ని చూచుకొని మనమే సిగ్గుపడే పనులు ఎందుకు చెయ్యాలి, చెప్పు?" అన్నాను.

"సిగ్గు దేనికే? మన దగ్గరకు వచ్చేవాళ్ళకు లేని సిగ్గు మనకు ఎందుకు వుండాలి? పైగా వాళ్ళకుమల్లే మనమేమీ దొంగచాటుపని చెయ్యటంలేదే? మనదగ్గరమాట మనదగ్గరా, భార్యలదగ్గరమాట భార్యలదగ్గర చెప్పటంలేదే! మోసపుబ్రతుకు, అబద్ధాల బ్రతుకు—అవినీతి బ్రతుకు బ్రతుకుతున్నది వాళ్ళు. తమ బ్రతుకులను చూచుకొని వాళ్ళు సిగ్గుపడాలి. మనకేం రాజాబ్రతుకు బ్రతుకుతున్నాం."

ఇలా మాట్లాడేది అక్క. కాని ఆమె మనస్సులోవున్న సంఘర్షణ, వేదన నాకు తెలుసు. పైకి ఎన్ని చెప్పినా లోలోపల నా మాటలకు విలువ ఇవ్వకపోదనీ, ఆలోచించక పోదనీ నేను అనుకుంటూ వుండేదాన్ని.

మాకు ఆ వూరునుంచి ట్రాన్స్ఫర్

అయింది. మురళీమోహనరావు గారికి తల్లిదండ్రులనుంచి ఏరకమైన సహాయమూ రాకపోవటం వల్ల, కాపురం జరగటం కొంచెం కష్టంగానే వుండేది. అందులో ఆయన ఎక్కువ ఖర్చుపెట్టే స్వభావం కలవాడు. వివాహం కాక ముందు అలంకరణకు నేనూ ఎక్కువగానే ఖర్చుపెడుతూ ఉండేదాన్ని. ఇప్పుడు ఆయన పడుతున్న ఇబ్బందిని చూసి ఆ ఖర్చు తగ్గించి వేశాను. ఎంత తగ్గించినా అప్పుడప్పుడు డబ్బుకి కిటకిటలాడవలసి వస్తూ వుండేది. ఏ క్షణాన నన్ను వివాహం చేసుకోవటంవల్ల ఈ ఇబ్బందులు పడవలసి వచ్చిందని ఆయన అనుకుంటాడో—అని నా కోసం ఖర్చు పెట్టుకోవటం పూర్తిగా మానివేశాను. అయినా ఆయన స్వభావం క్రమక్రమేణా మారక ఆగలేదు.

ఆ సంగతి నాకు—ఆయన మా అమ్మ సంగతీ, అక్క సంగతీ, ఇంటివగ్గర మేము గడిపే జీవితము సంగతీ పదే పదే అడగటం మొదలుపెట్టినప్పుడు తెలిసింది.

"మీ వాళ్ళంతా అలా బ్రతుకుతున్నప్పుడు నీకు కూడా అలాగే బ్రతక బుద్ధి అయ్యేదికాదూ!" అని అడిగేవారు.

"మీ ఇంటికి వచ్చినవాళ్ళు నీతో మాత్రం సరసాలు ఆడకుండా వుండేవాళ్లా?" అనేవారు.

"అప్పుడు నీ మనస్సులో ఎలా వుండేది?" చెప్పమనేవారు.

ఏమి మాట్లాడితే ఏమనుకుంటారో—అని అటువంటి సమయాల్లో నేను మెదలకుండా వూరుకునేదాన్ని.

మా ఇంటికి ఆయన స్నేహితులు నలుగురైదుగురు వస్తూ వుండేవారు. వారు లేనప్పుడు వచ్చి ఏదో ఒక నెపంతో నన్ను మాటల్లోకి దింపటానికి ప్రయత్నించేవారు. అందులో సుకుమార్ అనే ఆయన మరీను. చీటికి మాటికీ వస్తూ వుండేవారు. వీరిలో ఎవ్వరికీ నేను వారి స్నేహితుని భార్యగా కనుపిస్తున్నట్టు వుండేదికాదు. వారికి ఎంతసేపూ నా కులమే జ్ఞాపకం వుండేది అనుకుంటాను. అందుకే అలా ప్రవర్తించేవారు. నాకు చాలా కష్టం వేసేది. ముక్తసరిగా సమాధానం చెప్పి పంపించేదాన్ని.

అప్పుడప్పుడు వారితో చెపుదామని అనిపించేదిగాని, చెపితే ఏమనుకుంటారో ...అని భయపడి వూరుకున్నాను. నా మాట నమ్మవలసిన అవసరం వారికి ఏముంది? నేనేం వివాహం చేసుకునే కులంలో పుట్టానుగనుకనా? ఎవ్వరినో ఒకర్ని వివాహంచేసుకొని మిగిలినవారిని కన్నెత్తి చూడటం తప్పనుకునే కులంలో పుట్టాను గనుకనా! నేనే కల్పించి చెప్పాను అనుకోవచ్చు. కల్పించి చెప్పటం మాకు మామూలేనని అనేకమంది పెద్దలు తమ గ్రంథాల్లో వ్రాసిపెట్టి





పోయేవారు కూడాను. అందుకని అలాగే నా జాగ్రత్తలో నేను వుంటూ కాలం దొర్లించటం మొదలుపెట్టాను.

ఒకరోజు సుకుమార్ మామూలుగా వచ్చాడు. "ఆయన వున్నాడా?" అని అడిగాడు.

"లేరు" అని సమాధానం చెప్పాను.

అయినా వెళ్ళిపోకుండా వసారాలో వున్న కుర్చీలో కూర్చొని "మీకు అభ్యంతరం లేకపోతే ఆయన వచ్చేవరకూ వుంటాను" అన్నాడు—నెమ్మదిగా నన్ను మాటల్లోకి దింపటానికి ప్రయత్నించాడు.

అంతలోకి వారు వచ్చారు. కాసేపు వారిద్దరూ ఏమో మాటాడుకొంటూ కూర్చున్నారు. అతనిని పంపి వారు లోపలికి వచ్చారు.

"నేను వచ్చేటప్పటికి ఎంత సేపైంది- సుకుమార్ వచ్చి?" అని అడిగారు.

"మీరు వచ్చేముందే వచ్చారు" అన్నాను.

"మరి అతను అలా అన్నాడేం?"

"ఏమన్నారు?"

"చాలా సేపటినుంచి మీకోసం కాచుకూర్చున్నానోయ్" అన్నాడు.

"మాటవరసకు అన్నారేమో!"

కాని, వారు నా మాట నమ్మలేదు. ఆనాటినుంచీ నాతో ఎక్కువగా మాట్లాడటం మానివేశారు. ఎప్పుడో వెళ్లేవారు.

నాకు విసుగుపుట్టింది. అక్కా, అమ్మా జ్ఞాపకంవచ్చారు. వాళ్ళని చూడాలనిపించింది. అమ్మనీ, అక్కనీ చూచి రెండు రోజులు వుండివస్తాను—అని చెప్పాను వారితో ఒకనాడు.

"నీ యిష్టం" అన్నారు వారు.

మా యింటికి వెళ్లాను. అక్క నన్ను చూచి ఆశ్చర్యపడి "ఇదేమిటి ఇలా అయిపోయింది!" అని అడిగింది.

"ఏం బాగానే వున్నానే!" అన్నాను.

"ఏం బాగు...నీ మొహం. అచ్చంగా పతివ్రతలాగ తయారయ్యావు" అన్నది.

అమ్మకూడా చిక్కిపోయాననీ, పూర్వంవున్న చురుకుతనమే పోయిందనీ, అసలు నేను నవ్వే నవ్వే మారిపోయిందనీ విచారపడింది.

నేను అక్కడ కులాసాగానే రెండు రోజులు గడిపాను. రెండోరోజు ఇదివరకుమల్లే ఆ ఇంటికి పరాయి మొగవాళ్ళు ఎవ్వరూ రావటంలేదు అని—గ్రహించాను. అక్కను అడిగాను.

"ఇప్పుడు మన మొహం ఎవరు చూస్తారే?" అన్నది అక్క.

"ఏం?"

"సంసారులంతా మనకు మల్లే నే తయారు అవుతుండిరి ... ఇక మన మెందుకు?" అని నవ్వింది. ఆ నవ్వులో జీవితంలో ఆమె అనుభవించిన బాధంతా వెలికివచ్చినట్లయింది. అంతలో అమ్మ అందుకుంది. అసలు సంగతి చెప్పింది. అక్క కులవృత్తి మానివేసిందట. నేను చెప్పినప్పుడు పైకి వెటకారంగా మాట్లాడినా, నేను వెళ్ళినప్పటినుంచీ ఆ విషయం ఆలోచించి ఒక నిశ్చితాభిప్రాయానికివచ్చి వృత్తి మానివేసిందట. ఆ మాటను వినేటప్పటికి నాకు యెక్కడలేని సంతోషం వచ్చింది. అక్కని కావలించుకొని ఏడ్చాను. అక్కకూడా కన్నీరు తుడుచుకుంది. కాస్త తమాయించుకున్న తరువాత "మరి కుటుంబం ఎట్లా గడుపుతున్నావే అక్కా?" అని అడిగాను.

"ప్రస్తుతంవున్న నగలు ఒక్కొక్కటే అమ్ముతున్నాను" అన్నది అక్క చిరునవ్వు నవ్వుతూ.

"ఎంతకాలం అని?" అని అడిగాను.

"నేనూ, అమ్మ ... ఇద్దరం బ్రతకలేక పోతామటలేవే?" అన్నది అక్క.

నేను పరమ సంతోషంతో మావారి దగ్గరకు బయలుదేరాను. ఇదివరకు నా మనస్సును కృంగదీస్తున్న వేదన ఇప్పుడు లేదు. ప్రపంచంలోవున్న ప్రతి వస్తువూ వేరురూపంతో కనపడ నారంభించింది. అనిర్వచనీయమైన ఆనందం ఏదో నన్ను వహించి తన్మయురాలిని చేసింది

నేను ఇంట్లో అడుగుపెట్టీ పెట్టగానే ఈ విషయంవారితో చెప్పాను.

"ఎన్నాళ్ళు?" అని అడిగా రాయన.

"ఎన్నాళ్ళేమిటండీ?" అన్నాను ఆశ్చర్యంగా.

"మీ అక్క వృత్తి వదిలి వుండేది?".

"బ్రతికినన్నాళ్ళూ!"

"ఇంకేం. నువ్వు మొదలుపెట్టు" అన్నారాయన.

ఆ మాట ఎలా అనగలిగారో, ఏమో! వెయ్యిబాకులుపెట్టి పొడిచినట్లయింది నాకు. నా మనస్సు విరిగి ముక్కలైంది. నేను వివాహం చేసుకోని కులానికి చెందాననే గదా, వారు ఏ మాటపడితే ఆ మాట అనగలుగుతున్నారు! ఇంకొకరినైతే అనగలిగేవారా!

ఆనాటినుండి నా జీవితం ఏడుపుమయమే అయింది. ఆయన ఇంటికి వస్తుండేవారు. వీలైనంతవరకు నన్ను తప్పుకు తిరిగేవారు. ఆయన ఇంట్లో లేనప్పుడల్లా నేను ఏడుస్తూకూచునేదాన్ని. ఎవ్వరితో చెప్పుకోను! ఎవరికి నామీద సానుభూతి వుంది గనుక? ఈ నేను భర్తకోసం ఏడుస్తున్నానంటే ఎవ్వరైనా నమ్ముతారా?

ఆయన లేనప్పుడు ఒకరోజు సుకుమార్ వచ్చాడు; తీరిగ్గా కూచున్నాడు.

"నాకు చాలా విచారంగా వుంది" అన్నాడు.

"ఎందుకు?"

ఆయన నన్ను పరీక్షగా చూచి, "మీకింకా ఈ విషయం తెలియదా?" అన్నాడు.

"ఏ విషయం?"

"మురళీమోహన్ మళ్ళీ పెళ్ళిచేసుకోబోతున్నాడు".

విన్నాను. ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నాను, యిటువంటిమాట ఎప్పుడో వినవలసివస్తుందని. అయినా ఏడుపు ఆగలేదు. పక్కమీదపడి దొర్లి దొర్లి ఏడ్చాను. అప్పటికే నాకు నెల తప్పింది. రాత్రి ఆయన వచ్చినప్పుడు అడిగాను.

"అవును" అన్నారాయన.

"తప్పేముంది."

"ఇది మీకు ధర్మమేనా?"

"నా గతేంకాను?"

"నీకు వచ్చిన యిబ్బంది ఏముంది? నువ్వుకూడా వుండు" అన్నారాయన.

నేను నిర్ఘాంతపోయాను. నేను నిర్ఘాంతపోవటంచూచి "కొత్తేముంది? మీ కులానికి మామూలేగా!" అన్నాడు.

ఈ మాటంతో నా తల తిరిగిపోయింది.

కెవ్వున కేకవేసి యింట్లోకి పరు

గెత్తాను. ఏ రాయన్నా దొరికితే తల బ్రద్దలుగొట్టుకుందా మనుకున్నాను. వెయ్యేళ్ళ భారతదేశచరిత్ర నా కళ్ళ ముందు తాండవించింది. నన్ను ఉంపుడుకత్తెగా ఉండమని ఆయన కోరిక. పైగా అందులో తప్పులేదట. అలా వుండటం మామూలేనట!

అక్క జ్ఞాపకం వచ్చింది. సంఘం పేరుచెపితే అక్క అంత అక్కసు ఎందుకు వెళ్ళబోసుకునేదో అప్పుడు నాకు అర్థమయింది. ఎవ్వరో పేగులు ముక్కల క్రింద తరుగుతున్నట్లు అనిపించింది.

ఇక అక్కడ వో క్షణం వుండటం పాపం అనుకున్నాను; ఆ రాత్రే మా యింటికి బయలుదేరాను.

ఎట్లా తెలిసిందో, ఎవ్వరు చెప్పారో సుకుమార్‌కి, స్టేషన్‌కి వచ్చాడు. అంతా తనకు తెలిసినట్లే మాట్లాడాడు. నన్ను వెళ్ళవద్దన్నాడు. నాకు అభ్యంతరం లేక పోతే, తానే నన్ను పోషిస్తానన్నాడు. చివ్వరికి ఎన్నాళ్ళనుంచో నన్ను ప్రేమిస్తున్నానని చెప్పాడు.

"మురళీమోహన్ స్నేహితుడు అవటంవల్ల ఈ సంగతి చెప్పలేక పోయాను" అన్నాడు.

"ఇప్పటికీ ఆయన మీ స్నేహితుడేగా" అన్నాను "మరి నన్ను ప్రేమిస్తానంటున్నారు...ఉండి పొమ్మంటున్నారు. మీకు వివాహంచేసుకున్న భార్య ఉన్నది గదా? ఆమెను ఏం చేస్తారు?" అని అడిగాను.

ఈ ప్రశ్నకు అతను తబ్బిబ్బుపడ్డాడు. నేను వెయ్యగూడని ప్రశ్న వేసినట్టు నా ముఖంచూశాడు. చివరికి "ఉంటుంది, ఒకమూల" అన్నాడు.

వింటున్నారా? చెప్పేతీరులో మార్పు మాత్రమే. అందరు చెప్పేదీ ఒక్కటే. భార్యలూ వుంటారు; మేమూ వుండాలి.

"మీకొక నమస్కారం, మీ సంస్కారానికి ఒక నమస్కారం: మీ భార్యలకు ఒక నమస్కారం. ఇక మీరు నాజోలికి రాకుండా వుండండి. అదే పదివేలు" అన్నాను.


నేను ఇంటికి వెళ్ళేటప్పటికి అక్క ఒక్కతే ఇంట్లోవుంది. అమ్మ ఎక్కడికో వెళ్ళింది. అక్కని చూడగానే వెళ్ళగించుకొని వచ్చింది ఏడుపు. కావిలించుకొని ఏడ్చాను. జరిగిన సంగతంతా చెప్పుకొని ఏడ్చాను,

"పోనీలేవే—ఇక్కడే వుందువుగాని" అన్నది అక్క.

"మనకు గడిచేది ఎట్లా అక్కా?" అడిగాను, నలుదిక్కులూ పరికిస్తూ. ఇంటికి ఇదివరకువున్న అలంకారాలులేవు. సున్నంకొట్టించికూడా ఎన్నాళ్ళో అయినట్లుంది. ఓ పక్క రెండు మంచాలు వున్నాయి. వాటిమీద రెండు దుప్పట్లు మాత్రమే పరచబడివున్నాయి. వాటిమీద అమ్మా అక్కా పడుకుంటారు.








అక్క నా ఆలోచనలు గ్రహించింది. నన్ను పక్క పోర్షన్లోకి తీసుకువెళ్ళింది. అక్కడ నాలుగు కుట్టుపనియంత్రాలు వున్నాయి. నాకు వెంటనే తెలిసింది — అక్క కుట్టుపని మొదలుపెట్టి కుటుంబాన్ని సాకుతూ వుందని!

"మనలాంటివాళ్ళు ఇంకా నలుగురు బ్రతుకుతున్నారే, ఈ పనిమీద" అన్నది అక్క.

"చాలా మంచిపని చేశావు అక్కా" అన్నాను.

ఇక నేను అమ్మతోను అక్కతోను వుండిపోయాను. మురళీమోహనరావు గారు మళ్ళీ పెళ్ళిచేసుకున్నారు. పెద్ద లంతా సంతోషించారు. నేను చెడుగా ప్రవర్తించానని, అందుకనే పెళ్ళిళ్ళ విషయంలో సాంప్రదాయం పాటించాలని తీర్మానించుకున్నారట. కుక్కని సింహాసనం ఎక్కిస్తే చెప్పులు కొరకటం మానదని నిశ్చయించుకున్నారట.

"అదొక పీడకల. మరచిపో" అని పెద్దలు మురళీమోహనరావుగారికి సలహా చెప్పారట. మురళీమోహనరావుగారు పెద్దల సలహాలను శిరసావహించి పాటించటానికి సిద్ధంగా వుండనే వుండిరి!

ఈ విషయాలన్నీ కర్ణాకర్ణిగా విన్న అక్క "నీ కడుపున మగపిల్లవాణ్ణి పుట్టనివ్వవే చెపుతాను" అన్నది.

"ఏం చేస్తావేమిటి అక్కా?"

"వాణ్ణి పెంచి, పెద్దవాణ్ణిచేసి చదువు చెప్పించి, ఈ పెద్దల సంఘానికి వాడితో నిప్పు పెట్టిస్తాను" అన్నది. అంటూనే వున్నది.